క్లుప్తంగా

అల్లూరి ఆశయసాధనకు కృషి



అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్

జి.సిగడాం: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు అంకితభావంతో కృషి చేయాలని సంతవురిటి పంచాయతీ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం గ్రామంలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందనాల గణపతి, మాజీ ఎంపీపీ బాలబొమ్మ వెంకటేష్, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు శిర్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో వైద్య శిబిరం

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు భవనంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా శుక్రవారం ప్రారంభించారు. కోర్టు సిబ్బంది, కక్షిదారులు, న్యాయవాదులు సేవలు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడో అదనపు జిల్లా జడ్జి సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎం.ఫణికుమార్, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న బ్రహ్మకుమారీలు

శ్రీకాకుళం కల్చరల్ : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బ్రహ్మకుమారీల ప్రతినిధి జ్యోతి తెలిపారు. ఈ మేరకు నగరంలోని చిన్న మండల వీధి కార్యాలయంలో శుక్రవారం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన కేంద్రమైన మౌంట్ ఆబూ నుంచి మోటివేషనల్ స్పీకర్ కారపు గణేష్ హాజరై ఒత్తిడిని అధిగమించడంపై ప్రసంగిస్తారని తెలిపారు. అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిలు సరళ, ఉషా, శోభ, వాగ్దేవి పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్అండ్ కల్చరల్ వింగ్ నేతృత్వంలో నిర్వహించిన వివిధ రకాల పోటీల విజేతలకు శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు జిల్లా కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి సత్కారం



ఆనందరావును సన్మానిస్తున్న గ్రామస్తులు

జి.సిగడాం: పాకిస్థాన్‌తో 1971లో జరిగిన యుద్ధంలో పాల్గొన్ని ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన దవళపేట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బొడ్డేపల్లి ఆనందరావుకు శుక్రవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పేడాడ శ్రీరామమూర్తి సమక్షంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కంచరాన రమణరావు, పేడాడ కృష్ణంరాజు, నీటి సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, పేడాడ స్వాతినాయుడు, నూక చందు, పేడాడ సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: అంబేడ్కర్ వర్సిటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ రజని, సిబ్బంది



శ్రీకాకుళం రూరల్: జెమ్స్ ఆసుపత్రి వద్ద స్వాతంత్ర్య వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: జామియా మసీదు వద్ద జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో జెండా వందనం



శ్రీకాకుళం క్రైమ్ : జెండా వందనం చేస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విశ్రాంత ఉద్యోగులు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో..



శ్రీకాకుళం అర్బన్: డీసీసీబీ బ్యాంక్ వద్ద ...

మురిసిన మువ్వన్నెల జెండా



శ్రీకాకుళం పాతబస్టాండ్ కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, అతిథులు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల, వీరులు, దేశభక్తుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. జాతి యావత్తు వారి త్యాగాలను మరువలేదని కీర్తించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: గౌరవ వందనం సమర్పిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, సీఈఓ శ్రీధర్‌రాజా



రణస్థలంలో వైఎస్సార్‌సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం అర్బన్: శాంతినగర్‌లోని గాంధీమందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న మందిర కమిటీ ప్రతినిధులు



శ్రీకాకుళం రూరల్:ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



రణస్థలం: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ పిన్నింటి రజని



శ్రీకాకుళం అర్బన్: ఐసీడీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళా కళాశాలలో పతాకావిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: గుజరాతీపేటలోని ఎంజెపిఏపీబీసీడబ్ల్యూ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో..



శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్‌లో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం అర్బన్: ఇందిరావిజ్ఞానభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో..



శ్రీకాకుళం న్యూకాలనీ: కొయ్యాం జూనియర్ కళాశాలలో..



శ్రీకాకుళం పాతబస్టాండ్: రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో..



శ్రీకాకుళం కల్చరల్: మాజీసైనికుల కార్యాలయం వద్ద..



శ్రీకాకుళం రూరల్: నైరా వ్యవసాయ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆర్ఐఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



ఎచ్చెర్ల: ఎస్ఎంపురం వ్యవసాయ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ



గార: మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: జెడ్పీ ఎదురు హౌసింగ్ బోర్డు కాలనీలో షిరిడి సాయికి జెండా అలంకరణ



శ్రీకాకుళం అర్బన్: శర్వాణి విద్యాలయలో జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం



జి.సిగడాం: పాలఖండ్యాం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల వేషధారణ

సంక్షిప్తంగా..

స్త్రీ శక్తి పథకం ప్రారంభం

రణస్థలం: మండల కేంద్రం రణస్థలంలో మహిళలకు ఉచిత బస్సుకు సంబంధించిన స్త్రీ శక్తి పథకాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. మహిళా ప్రయాణికులతో కలిసికొంతదూరం ప్రయాణించారు. కాగా, ఫ్లెక్సీపై ఎంపీ ఫొటో లేకపోవడంపై అనుచరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు పంపించారని తెలిసి మిన్నకుండిపోయారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీకాకుళం రూరల్: నిరుద్యోగులు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు వీలుగా పాత్రునివలస టిడ్కో కాలనీ వద్ద ఏపీఐఐసీ ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భవనం నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, ఆర్‌డీఓ సాయిప్రత్యూష, ఏపీఐఐసీ జీఎం మురళీమోహన్,ఎ పరిశ్రమల శాఖ ఏడీ రఘునాథ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవార పూజలు

శ్రీకాకుళం కల్చరల్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని పలు అమ్మవారి ఆలయాల్లో కుంకుమార్చనలు నిర్వహించారు. నగరంలోని సంతోషమాత ఆలయం, కోదండ రామాలయం, బొందిలీపురం తుల్జాభవానీ అమ్మవారి ఆలయం, హౌసింగ్ బోర్డు కాలనీలోని షిరిడిసాయి ఆలయంలో లలితాదేవికి ప్రత్యేక పూజలు జరిగాయి.

ప్రభుత్వ పాఠశాలకు వితరణ



శ్రీకాకుళం : నగరంలోని టంగుటూరు ప్రకాశం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మెంటాడ సాంబమూర్తి తన తల్లిదండ్రుల పేరున రూ.50 వేలు శుక్రవారం అందజేశారు. వీటి ద్వారా వచ్చిన వడ్డీతో పేద విద్యార్థులకు ఆగస్టు 15న స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరారు. మరో విశ్రాంత భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు స్టేజ్ పోడియం ఏర్పాటుకు కావల్సిన నగదు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.ఇందిరామణి, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు కూటమి తూట్లు

• మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలు స్వతంత్రంగా వినియోగించే ఓటు హక్కుకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడించిందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ విమర్శించారు. రణస్థలంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలు జరిగిన తీరు అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయ్యిందన్నారు. రౌడీమూకలతో రిగ్గింగ్ జరిపి ప్రజల ఓట్లను హరించారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి తమ పాలనపై నిజంగా నమ్మకం, ధీమా ఉంటే కేంద్ర బలగాలతో నిజాయితీగా ఎన్నికలు నిర్వహించాలని మాజీ సీఎం జగన్ విసిరిన సవాల్‌ను ఎదుర్కొనే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ హయాంలో కూటమి ప్రభుత్వంలా వ్యవహరించి ఉంటే నేడు కూటమిలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వ్యక్తులు సర్పంచ్‌లుగా కూడా గెలవలేరనే సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని కొనసాగిస్తే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో చెల్లిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

• వర్షాలు లేక ఎండిపోతున్న పొలాలు
• పంటలు బతికించుకునేందుకు రైతులకు తప్పని పాట్లు

ఆందోళనలో అన్నదాత



జాడ గ్రామంలో తాగునీరు తెచ్చి వరినారును బతికించుకుంటున్న రైతు

జి.సిగడాం : వర్షాలు సకాలంలో అనుకూలించకపోవడంతో మెట్టు ప్రాంత రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వరితో పాటు గోగు, మొక్కజొన్న, వేరుశనగ పంటలు ఎండిపోతుండటంతో వాటిని బతికించుకునేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. వేలాది రూపాయలు మదుపులు పెట్టి పంటలు వేసినా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అవస్థలు తప్పడం లేదు. ఆగస్టు నెల సగం పూర్తయినా వరుణుడి కరుణ లేకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. జి.సిగడాం, జగన్నాథవలస, వెంకయ్యపేట చెట్టుపొదిలాం, ఎస్‌పీఆర్‌పురం, జాడ, డీఆర్‌వలస, ముషినివలస, మద్రివలస, జి.సిగడాం తదితర ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి పైపులైన్లు పెట్టి పంటకు తడిపెట్టాల్సిన దుస్థితి దాపురించింది.



జాడలో ఎండిపోయిన వరినారు

బీడుభూములుగా..



వర్షాల జాడలేక పంటపొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. మరో 10 రోజుల్లో నాట్లు జరగకపోతే వరినారును పశువుల మేతగా వదిలేస్తాం. ప్రస్తుతం సుదూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చి నారును బతికిస్తున్నాం.

– టి.అప్పారావు, రైతు, జాడ గ్రామం

చినుకు లేదు

మూడు వారాలుగా వాన జాడే లేదు. రైతులంతా దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకుని నారును బతికించుకుంటున్నాం. చెరువుల్లోనూ చుక్క నీరు లేదు. ఇలాగే కొనసాగితే ఈ ఏడాది వరి సాగు కష్టమే.

– ఎం.చిరంజీవి, రైతు, జాడ గ్రామం